01 page 28_01 page 28.qxd 27-05-2026 PM 10:59 Page 1

కర్నూలు | నంద్యాల వార్త
28 మే 2026 గురువారం పేజీలు 4

ముఖ్యమంత్రి మహానాడులో.. హైబ్రిడ్ విధానం నిర్వహించడం సంతోషకరం

: ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి
డోన్ మే 27 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంధన పొదుపు బాధ్యతగా తీసుకుని రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని ఎక్కడ వారు అక్కడ ఉండే విధంగా డిజిటల్ హైబ్రిడ్ విధానంలో ప్రత్యేక డిజిటల్ స్క్రీన్ ప్రసార కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించడం అభినందనీయ మనీ ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు పట్టణంలోని క్లస్టర్ ఏడులో ఏర్పాటుచేసిన ప్రత్యేక డిజిటల్ స్క్రీన్ ప్రసార కార్యక్రమాల్లో పాల్గొని ముఖ్యమంత్రి చెప్పే సూచనలను ప్రతి ఒక్కరు

గమనించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పటి కప్పుడు సాంకేతికతను ప్రజలకు చేరువ చేస్తూ సమాజ ప్రయోజనాల కోసం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు ఇంధన పొదుపు సమయ నిర్వహణ పార్టీ కార్యకర్తల సమన్వయ లక్ష్యం గా మహానాడు కార్యక్రమాలను హైబ్రిడ్ విధానం లో నిర్వహించడం అభినందినీయమన్నారు అదేవిధంగా మహానాడు వేదికగా పార్టీ భవిష్యత్తు కార్య చరణ రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమపై కీలక చర్చలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించడం సంతోషకరమన్నారు అందులో భాగమే ధోని నియోజకవర్గం లో క్లస్టర్ల విభాగాలుగా ఏర్పడి తెలుగు తమ్ములు ఉత్సాహంతో మహానాడు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు నియోజకవర్గంలో బేతంచెర్ల ప్యాపిలి డోన్ మండలాల్లోని క్లస్టర్ గా ఏర్పడి ముఖ్యమంత్రి ప్రసార కార్య క్రమాల్లో పాల్గొని తెలుగు తమ్ముళ్లు ఎంతో ఉత్సాహంతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మహిళా సాధికారతకు.. ప్రాధాన్యం..!

: మహానాడు కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ
: మహిళలకు 33 శాతం రిజర్వేషన్లపై మహానాడులో చర్చ
: జిల్లావ్యాప్తంగా వర్చువల్ మహానాడు కార్యక్రమాలు
2లో

కర్నూలు, మే 27, ప్రభాతవార్త :

రాష్ట్రంలో మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ పట్టం కడుతుందని.. మహిళల అభి వృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తుందని.. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించు కుని నిర్వహిస్తున్న రెండు రోజుల వర్చువల్ కార్యక్రమాలలో భాగంగా కర్నూలు జిల్లాలో జరిగిన పలు మహానాడు కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షురాలుగా మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు ఘన స్వాగతం పలికారు కొన్నిచోట్ల కృష్ణమ్మ నాయకత్వంలో పార్టీ అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని కార్యకర్తలు కొనియాడారు ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ మహిళా సాధికారతకు ప్రాముఖ్యత ఇస్తున్న ఈ నేపథ్యంలో జిల్లాకు మహిళా నాయకురాలు ఉండడం గమనార్హం అని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మహిళా రిజర్వేషన్లు, మహిళా సాధికారత అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. కర్నూలు నగరంలోని క్లస్టర్5, క్లస్టర్7 ప్రాంతాల్లో నిర్వహించిన వర్చువల్ మహానాడు కార్యక్రమాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. రానున్న రోజుల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మహానాడులో నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని పేర్కొ న్నారు. మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు..

ఆళ్లగడ్డలో..
వైభవంగా మహానాడు..!

ఆళ్లగడ్డ, మే 27, ప్రభాతవార్త:

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పది చోట్ల నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ, టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలు పాల్గొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో ఎమె ల్యే భూమా అఖిల ప్రియ, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించార. అనంతరం లైవ్‌లో మహానాడు కార్యక్రమాలను తిలకించారు. ఆళ్లగడ్డ తాలూక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, భూమాల కుటుంబ అభిమానుల మధ్య మహానాడు కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఆళ్లగడ్డ తాలూకలోని మహిళలు ఉత్సా హంగా పాల్గొన్నారు. లైవ్ ద్వారా సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన సందేశాన్ని కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విని హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి పథంలో.. రాష్ట్రం..!

- **మహానాడు కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ గుప్తా**
- **రెండేళ్లలో సాధించిన విజయాలను వివరించాలి**
- **ఓర్వకల్లుకు భారీ పెట్టుబడులు వస్తున్నాయని వెల్లడి**
- **కార్పొరేషన్ ఎన్నికల్లో సర్వేల ఆధారంగానే ఎంపిక..**

రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా తెలిపారు. గత రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కర్నూలు నగరంలోని మోర్య ఇన్‌లో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ముందుగా దివంగత నాయకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న మహానాడు కార్యక్రమాన్ని నాయకులతో కలిసి వర్చువల్‌గా వీక్షించారు. ● వివరాలు 2లో

కర్నూలు, మే 27, ప్రభాతవార్త :

కర్నూలు నగరంలోని 12 ప్రాంతాల్లో మహానాడు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై మహానాడులో చర్చిస్తు న్నామని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో అన్ని జిల్లాలు, ప్రాంతాల్లో వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన పరిణామాలు ప్రజలకు తెలుసని పేర్కొన్న మంత్రి, అప్పటికీ ఇప్పటికీ అధికారులు ఒక్కరేనని, నాయకత్వం మాత్రమే మారిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వం వల్లే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాలో వలసలు తగ్గించేందుకు పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఓర్వకల్లులో జైరాజ్ స్టీల్ కంపెనీకి గతంలో శంకుస్థాపన జరిగినప్పటికీ, అనుమతుల జాప్యం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మరో రూ.6 వేల కోట్ల....

జగనన్న కాలనీ గృహాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేవిధంగా చర్యలు తీసుకోండి
- హౌసింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి

మంత్రాలయం, మే 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న జగనన్న కాలనీ గృహాలను జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి బుధవారం పరిశీలించారు. కాలనీలో ఎన్ని గృహాలు మంజూరయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ఎన్ని వివిధ దశల నిర్మాణాల్లో ఉన్నాయన్న వివరాలను హౌసింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలన్నారు. గృహ నిర్మాణాలు పూర్తయితే సీసీ రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం తదితర మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. వీరి వెంట తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ నూర్జహాన్, డిప్యూటీ ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి, హౌసింగ్ ఏఈ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు పోలీసు స్టేషన్‌ను ఎస్పీ అకస్మిక తనిఖీ

- బక్రీద్ పండుగ బందోభస్తు పరిశీలన

వెలుగోడు,మే 10,ప్రభాతవార్త:

ఈ నెల 28న జరిగే ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్..ఉల్..అజ్హా)ను పురస్కారించుకొని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ బుధవారం వెలుగోడు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. పండుగ వేళ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు భంధోబస్తు ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. ముందుగా స్టేషన్ ను సందర్శించి రికార్డులను పరిశీలించి, ఫిర్యాదిదారులతో ఎస్పీ వ్యక్తిగతంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మండలం భౌగోళిక పరిస్థితులపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అలాగే సమస్యాత్మక గ్రామాలు, నేరాలు నమోదు స్థితిగతులపై అధికారులతో చర్చించారు. అనంతరం మండలంలోని పలుగ్రామాలలో పర్యటించి పరివీలించారు. ప్రధానంగా ఈద్గాల వద్ద ప్రార్థనల సమయాలు అడిగి తెలుసుకున్నారు. పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలాచూసేందుకు ట్రాఫిక్ మరియు భద్రతా పరమైనా ఇబ్బందులు కలగకుండా ఉండడానికి అధికారులకు మరియు సిబ్బందికి ఎస్పీ తగిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు..

ఆదోని నూతన బైపాస్ రోడ్డులో బ్లాక్ స్పాట్ పరిశీలన

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి: కలెక్టర్ డా. సిరి

ఆదోని క్రైమ్, మే 27, ప్రభాతవార్త :

ఆదోని పట్టణంలోని నూతన బైపాస్ రోడ్డులో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు వారు పలు సూచనలు చేశారు. రహదారిపై హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం, వీధి దీపాల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ డా. సిరి ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా రోడ్డు భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రమాద ప్రాంతాల్లో పోలీసు నిఘా మరింత పెంచుతామని చెప్పారు. ఎమ్మెల్యే డా. పార్థసారథి మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఆదోనిలో బక్రీద్ పండుగకు..ప్రత్యేక నిఘా

: శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఎస్పీ పిలుపు

ఆదోని క్రైమ్, మే 27 ప్రభాతవార్త:

బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఆదోని పట్టణంలో భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బందోబస్తు పర్యవేక్షణ కోసం ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్‌ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. అత్యవసర సమాచారానికి ఆయన ఫోన్ నంబర్ 9121101003 అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. భద్రతా చర్యల్లో భాగంగా ఒక డీఎస్పీ, 8 మంది సీఐలు, 13 మంది ఎస్ఐలు, 80 మంది కానిస్టేబుళ్లు, 18 మంది ఏపీఎస్పీ కానిస్టేబుళ్లు, 10 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు విధుల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. అదనంగా స్పెషల్ పార్టీకి చెందిన 10 మంది పోలీసులు కీలక ప్రాంతాల్లో నిఘా నిర్వహిస్తున్నారని చెప్పారు. పట్టణంలోని మసీదులు, ప్రార్థనా స్థలాలు, ప్రధాన కూడళ్ల వద్ద డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. అనుమానాస్పద కదలికలపై డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో వదంతులు, రెచ్చగొట్టే పోస్టులు ప్రచారం చేయవద్దని హెచ్చరించిన ఎస్పీ, ప్రజలంతా పరస్పర సహకారంతో సోదరభావంతో పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

జల హారతితో.. కుంటలకు జలకళ

- **20ఏళ్ల తర్వాత చిన్నభూంపల్లి చెరువుకు చేరిన నీరు..**
- **ఉపాధి పథకం కింద చేసిన చెరువు ఫీడర్ పనులు..**
- **జిల్లా కలెక్టర్ సిరి కోసిగి మండలంలో సుడిగాలి పర్యటన..**
2లో

కోసిగి మే 27, ప్రభాతవార్త :

ఇటీవల కోసిగి మండలంలోని చిన్నభూంపల్లి, పల్లెపాడు గ్రామాల పరిధిలో చేపట్టిన జలహారతి -జలధార పథకం కింద ఏర్పాటు చేసిన ఫీడర్ పనులకు సంబందించి నిన్న కురిసిన వర్షానికి ఆ కుంటలు వర్షపు నీటితో కళకళలాడాయి..దీంతో విషయం తెలుసుకున్నజిల్లా కలెక్టర్ డా.సిరి బుధవారం కోసిగి మండలంలోని పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసారు..గత నెలలో కలెక్టర్ సిరిజలధార-జలహారతి కింద పలెల్లపాడు, చిన్నభూంపల్లి చెరువులను పరిశీలించి మట్టితో పూడికపోయిన చెరువులలో ఉపాధి హామిపథకం కింద పనులు చేపట్టాలని ఆదేశించారు.. దీంతో ఈ రెండు గ్రామాల పరిధిలో ఉన్న చెరువులలో పూడికతీత పనులు, ఫీడర్‌ఛానల్స్‌లను సిద్దం చేసారు..ఈ సందర్భంగా కలెక్టర్ సిరి మాట్లాడుతూ జిల్లాల చేపడుతున్న జలధార-జలహారతి కార్యక్రమాలు మంచి ఫలితాలుఇస్తున్నాయన్నారు.. ఇందులో భాగంగానే కోసిగి మండలంలోని చిన్నభూంపల్లి, పెద్దభూంపల్లి మధ్య ఉన్న చెరువుకు ఫీడర్ పనులు పూర్తి కావడంతో కురిసిన వర్షానికి నీరు చెరువులోకి చేరిందన్నారు.. రెండు ఫీడర్ పనులు పూర్తి కావడంతో చిన్నపాటి జల్లులకేనీటి ప్రవాహం చెరువులోకి వచ్చి చేరిందన్నారు..ఇకపోతే భారీ వర్షాలు కురిస్తే చెరువులు నిండడంతో పాటు పక్కన ఉండే కుంటలుసైతం నీటితో నిండి భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీటి మట్టాలు పెరిగే అవకాశం ఉందన్నారు..ఇక చిన్నభూంపల్లి చెరువులో ప్రస్తుతం 24 పిట్స్ పూర్తి చేయగా మొత్తం 60 పిట్స్ ఏర్పాటు చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు..దీని ద్వారా 56 వేల లీటర్ల నీటిని సంరక్షించినట్లు, పలెల్లపాడు గ్రామపరిధిలోని బలవన్నావాగులో చేపట్టిన ఫీడర్ పనుల ద్వారా 76 ఇంకుడు గుంతలతో దాదాపు 4వేల 800లీటర్ల వర్షపు నీటిని నిల్వచేసి భూమిలోకి ఇంకేలా చేసామన్నారు..

అక్రమాలకు తావులేకుండా.. రేషన్ పంపిణీ

కర్నూలు మండల స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో పౌర సరఫరాల శాఖ సమీక్ష

కర్నూలు, మే 27, ప్రభాతవార్త :

తహసిల్దార్ కర్నూలు అర్బన్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రేషన్ బియ్యం పంపిణీ, ఈపోస్ యంత్రాల పనితీరు, ఎఫ్‌పీ షాపుల నిర్వహణ, అక్రమ రవాణా నివారణ చర్యలు, అర్హులందరికీ సరుకుల పంపిణీ, దీపం02 పథకం అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులందరికీ సకాలంలో నాణ్యమైన సరుకులు అందించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. సరుకులు సకాలంలో అందుతున్నాయా, నాణ్యత ఎలా ఉంది, ఎవరైనా అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారా వంటి అంశాలపై ప్రజల నుంచి నిరంతరం ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు రేషన్ సరుకులు సమయానికి, నాణ్యతతో అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే స్పందించి చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులకు ప్రతి నెల 26వ తేదీ నుంచి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందజేస్తున్నామని వెల్లడించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ప్రతి ఎఫ్‌పీ షాపులో రోజువారీ పంపిణీ శాతం, నిల్వల వివరాలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు వివరించారు. దీపం 02 పథకం అమలులో భాగంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ సిలిండర్‌కు అదనపు డబ్బులు వసూలు చేయరాదని స్పష్టం చేశారు. ప్రజలతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరించేలా ఏజెన్సీలు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ పూర్తి స్థాయిలో చేరేందుకు అధికారులు, డీలర్లు, ఏజెన్సీలు, ప్రజలు సమిష్టిగా సహకరించాలని తహసిల్దార్ కోరారు. ఈ సమావేశంలో సహాయ సరఫరాల అధికారి ఎం. వెంకట రాజు, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

పార్టీ ఉన్నతానికి కారణం లక్షలాది మంది కార్యకర్తల బలమే

నంద్యాల, మే 27,ప్రభాతవార్త
ప్రతినిధి

తెలుగు దేశం పార్టీ నేడు ఇంత ఉన్నతంగా ఉందంటే దానికి కారణము లక్షలాదిమంది కార్యకర్తల బలమే నిని రాష్ట్ర మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. బుదవారము 2026 తెలుగు దేశం పార్టి మహానాడు కార్యక్రమము నూతనంగా వర్చువల్ విదానమును మంత్రి ఫరూక్ లాంచనంగా ప్రారంబించారు.నంద్యాల 10క్లష్టరుల్లో మహనాడు కార్యక్రమము జిల్లా ప్రదానకార్యదర్శి యన్‌యండి పిరోజ్ అధ్వర్యంలో నిర్వమించారు ఈకారక్రమాన్ని వేలాది మంది కార్యకర్తలు పాల్గొని వీక్షించారు.ఈసందర్భమగూ మంత్రి మాట్లా డుతూ పార్టి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి రోజున ప్రతి ఏటా మహానాడు కార్యక్రము ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 44 సంవత్సరాల పాటు నిరంతరాయంగా ఈ మహనాడు సాగుతుందంటే పార్టికి లక్షలాది మంది కార్యకర్తల బలమే అన్నారు.

బక్రీద్ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

: ఆర్టీసీ బస్సులకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు
కర్నూలు, మే 27, ప్రభాతవార్త :

బక్రీద్ పండుగ సందర్భంగా కర్నూలు నగరంలో గురువారం ఉదయం 6 గంటల నుంచి ప్రార్థనలు ముగిసే వరకు ట్రాఫిక్ మళ్లింపు అమల్లో ఉంటుందని కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్ తెలిపారు. హైదరాబాద్ నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను కర్నూలు టౌన్‌లోకి అనుమతించకుండా తిప్పమ్మకొట్టం నుంచి నేషనల్ హైవేపైకి మళ్లించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ జెట్ గేట్ నుంచి బయలుదేరే ఆర్టీసీ బస్సులను బళ్లారి చౌరస్తా, గుత్తి పెట్రోల్ బంక్, బిర్లా జంక్షన్, సీ క్యాంపు సర్కిల్ మీదుగా నంద్యాల చెక్‌పోస్టు వైపు మళ్లిస్తామని వివరించారు. అలాగే నంద్యాల చెక్‌పోస్టు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను మద్దూరునగర్ వద్ద డైవర్షన్ చేసి బిర్లా జంక్షన్, గుత్తి పెట్రోల్ బంక్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్‌కు పంపిస్తామని తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపుల నేపథ్యంలో ప్రజలు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని ట్రాఫిక్ సీఐ కోరారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు విలువ..అదారిత ప్రాసెసింగ్ కు ప్రోత్సాహం

: రైతు సమూహాలకు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు

నంద్యాల, మే 27, ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం ఉపమాపతి నగరానికి చెందిన రైతు గుడ్డిపాటి రాజశేఖరు అద్వర్యంలో సృష్టి రైతు సమూహం ద్వారా ఏర్పాటు చేసిన మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్‌ను బుదవారము జిల్లా కలెక్టరు రాజకుమారి సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రాసెసింగ్ విదానాన్ని పరిశీలించారు. ఈసందర్బముగా సంఘం ప్రతినిది రాజశేఖరు కలెక్టరుకు వివరాలు తెలియజేస్తూ రైతులకు విత్తనాలు అంద జేసి ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పండించిన మిల్లెట్స్ చేస్తున్నట్లు తెలిపారు. కొర్రలు సాముల వరిగలు వంటి చిరుదాన్యాలను బియ్యంంగా మార్చడంతో పాటు సజ్జలు రాగులు జొన్నలను శుబ్రపరిచి ప్యాకింగ్ చేసి వినియోగదారులకు అందిస్తున్నట్లు కలెక్టరు నివేదించారు. రెండేళ్ల క్రితం ఏర్పాట్లు చేసిన ఈప్రాసెసింగ్ యూనిట్ ద్వారా రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించడముతో పాటు అరోగ్యకరమైన అమార ఉత్పత్తుల ను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. యూనిట్‌ను సందిర్శంచిన

కలెక్టరు రాజకుమారి స్వయంగా మిషన్ ప్రారంబించి ముడి సరుకు నుంచి బియ్యం సూకలు ఎలా తమారవుతున్నాయో ప్రాసెసింగ్‌ను పరిశీలించారు. అక్కడ తయారు చేసిన మిల్లట్ స్నాక్స్ ను రుచి చూసి వాటి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్బముగా సంఘం సభ్యులు రవ్వ తయారి మిషన్ మరియుసార్టెక్స్ మిషన్ కొనుగోలుకు అర్థిక సహాయం లేదా సబ్సిడీ మంజూరు చేయాలని కలెక్టరు కోరారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టరు రూ 50లక్షల వరకు ప్రాజెక్టులకు అవకాశాలు ఉన్నాయని సంబందిత వివరాలను సమర్పించాలని కలెక్టరు సూచించారు. ఇందుకు సంబందించి యూనిట్ జీఎస్టి పుడ్‌లైసెన్సు ఉద్యమ్ అదార్ అవసరమైన యంత్రాల అంచనా వ్యయం వివరాలతో కూడిన దరఖాస్తును సమర్పించాలని కలెక్టరు సూచించారు మిషనరీ కొనుగోలు సుమారు రూ 26లఓలు అవసరమవుతాయని ప్రస్తుతం ముడి సరుకు కొగనులుకు వర్కిం క్యాపిటల్ కొరత ప్రదాన సమస్యగా ఉందని సంఘం సభ్యులు కలెక్టరు దృష్టికి తీసుకుని వచ్చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులకు విలువ అదారిత ప్రాసెసింగ్ యూనిట్లుగ్రామీణ అర్థికాబివృద్ధికి దోహదపడతాయని కలెక్టరు పేర్కొన్నారు. రైతు సమూహాల అబివృద్ధికిప్రభుత్వం అందించే అవకాశాలను వినయోగించుకోవాలని సూచించారు.

అంతర్గత కలహాలు.. సొంత పార్టీలో విభేదాలు..!

కర్నూలు అర్బన్, మే 27, ప్రభాతవార్త : కర్నూలు నగర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి రాజకీయ చర్చకు దారితీశాయి. ఐటీడీపీ నాయకుడితో వైసీపీ నగర ఇంచార్జ్ అహ్మద్ అలీ ఖాన్ మాట్లాడినట్లు ప్రచారంలోకి వచ్చిన ఫోన్ కాల్ లీక్ వ్యవహారం జిల్లాలో తీవ్ర దుమారం

రేపుతోంది. అయితే ఆ కాల్‌లో మాట్లాడింది తాను కాదని అహ్మద్ అలీ ఖాన్ స్పష్టం చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటుచేసి నమీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, టిడిపి నాయకుల కంటే సొంత పార్టీ నాయకుల నుంచే తనకు ఎక్కువ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు విషయం తెలుసుకోకుండా వైసీపీ నేతలే సోషల్ మీడియాలో తనపై ట్రోలింగ్ చేయడం బాధాకరమన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డికి ఫోన్ చేసినప్పటికీ ఇప్పటివరకు స్పందించలేదని తెలిపారు. తనపై జరుగుతున్న కుట్రలకు ఇకపై గట్టిగా సమాధానం ఇస్తానని హెచ్చరించిన అలీ ఖాన్, నగరంలోని ప్రతి గడపకు వెళ్లి పార్టీని బలోపేతం చేస్తానన్నారు."వంగి వంగి దండాలు పెట్టే రోజులు పోయాయి" అంటూ తన అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేశారు. అంతేకాకుండా నా పార్టీ కార్యాలయాన్ని కూడా తెరవనీయకుండా ఆంక్షలు పెట్టారని, ఎస్ వి మోహన్ రెడ్డి మనుషులు నాపైన నా కుటుంబం పైన మాటలు యుద్ధానికి దిగినారని, ఇప్పటినుంచి ఇలా జరగకుండా ప్రతి విషయానికి సమాధానం ఇచ్చే పరిస్థితి వచ్చిందని స్పష్టం చేశారు. ఫోన్ కాల్ లీక్ వ్యవహారంపై పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని స్పష్టం చేసిన ఆయన, తాను ఏ నాయకుడిని నమ్ముకుని పార్టీలోకి రాలేదని, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని నమ్ముకుని వచ్చానన్నారు. నగరంలో మైనార్టీ నాయకత్వాన్ని అణగదొక్కే ప్రయత్నాలు సొంత పార్టీలోని కొందరు నేతల నుంచే జరుగుతున్నాయని ఆరోపించారు. తమ కుటుంబానికి కర్నూలులో 200 సంవత్సరాల చరిత్ర ఉందని, వేరే ఊర్ల నుండి వలస రాలేదని గుర్తు చేశారు. ప్రజలు అవకాశం ఇచ్చిన నాయకులు అభివృద్ధి పనులు చేయాలని, సోషల్ మీడియాలో వివాదాస్పద వీడియోలతో సమయం వృథా చేయకూడదని వ్యాఖ్యానించారు. మంత్రి టీజీ భరత్ ప్రజలకు మంచి చేయాలని ఆకాంక్షించారు. గట్టు తిలక్‌తో మాట్లాడిన విషయంపై స్పందిస్తూ,"బాగున్నావా" అన్న మాట వరకే సంభాషణ జరిగిందని, మిగతా అంశాలన్నీ కల్పితమని చెప్పారు. అవసరమైతే హైదరాబాద్, ఢిల్లీ స్థాయిలో ఎలాంటి పరీక్షలకైనా సిద్ధమని సవాల్ విసిరారు. గట్టు తిలక్‌తో తనకు 12 ఏళ్ల పరిచయం ఉందని, గట్టు తిలక్‌పై కేసు పెట్టడం లేదని తెలిపారు, పార్టీ అధిష్టానం సూచనల మేరకే తాను పనిచేస్తానని అహ్మద్ అలీ ఖాన్ స్పష్టం చేశారు.

గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక తనిఖీలు

కర్నూలు హాస్పిటల్, మే 27, ప్రభాతవార్త : కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ సందర్బంగా కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి, గోవుల అక్రమ రవాణా నివారణకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు.

ఫోర్ వీలర్ వాహనాలను తనిఖీ చేస్తూ అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక నిఘా కొనసాగించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు జంతు అక్రమ రవాణా అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

వేసవిలో శిక్షణ కార్యాక్రమాలు

ఎమ్మిగనూరు, మే 27, ప్రభాతవార్త: రాష్ట్ర వాప్తంగా మే 1ను2డి9 వరకు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో కిశోర బాలికల కోసం వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఎమ్మిగనూరు మండలం, కోటేకల్ గ్రామంలో సీడీపీఓ



సఫరున్నిసా బేగం ఆధ్వర్యంలో "కిషోరి వికాసం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుక్తవయస్సు బాలికలకు శరీరక వ్యాయామం గురించి, మరియు జేజే యాక్ట్ గురించి, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి , పొక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు, ముఖ్యంగా ఈ శిక్షణలో కిషోర బాలికలకు చదువు యొక్క ప్రముఖ్యత గురించి మరియు చదువుతో పాటు జీవితంలో ఆటలు, పాటలతో పాటు క్రీడాలలో కూడా పాల్గొనాలని మరియు శారీరక పెరుగుదల కు కావలసిన పొష్టికహారం గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం (డీసీపియు) సిబ్బంది శ్రీలక్ష్మి, సూపర్‌వైజర్ నీలమ్మ , మహిళా సంరక్షణ కార్యదర్శి ..వాణి, ఏ.ఎన్.ఎం మగ్గాలమ్మ మరియు అంగన్‌వాడీ టీచర్లు,ఆయలు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కాపాడిన పార్టీ తెదేపా..

వెల్దుర్తి, మే 27, ప్రభాతవార్త : తెలుగు ప్రజల ఆత్మగౌరవం కాపాడిన పార్టీ తెదేపా అని జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో బుధవారం మహానాడు కార్యక్రమం తెదేపా నాయకులు కార్యకర్తలు, క్లస్టర్ బూత్ ఇన్చార్జిలతో కలిసి



ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించి మహానాడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు మాట్లాడుతూ తాను ఏనాడు పదవులు కోరుకోలేదని పార్టీ కోసం ఏపీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కుటుంబం అన్నాక చిన్నపాటి గొడవలు సహజమన్నారు. అందరూ కలిసి రాబోయే స్థానిక ఎన్నికల్లో తెదేపా జెండాను ఎగురవేయాలి అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు టీ బలరాం గౌడ్ మాట్లాడుతూ కష్టకాలంలో తనను పెద్దలు కేఈ కృష్ణమూర్తి కీర్తిశేషులు బొమ్మన శివశంకర్ రెడ్డి,ప్రస్తుత పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు పార్టీ పెద్దల సహకారంతో మండల టీడీపీ అధ్యక్షులుగా ఎన్నుకున్నారన్నారు. అప్పటినుంచి ప్రతిపక్ష పార్టీ అయిన వైకాపా నుంచి ఎన్నో ఇబ్బందులను మానసికంగా ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నానన్నారు. పార్టీ కోసం పని చేసేందుకు సదా సిద్ధమన్నారు. తెదేపా సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ ఎల్ఈ. జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డానని వెల్దుర్తి మండలంలో వెల్దుర్తి తో పాటు పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను పెద్దలు మాజీ డిప్యూటీ సిఎం కేఈ కృష్ణమూర్తి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సహకారంతో చేశామన్నారు. జ్యోతిరావు పూలే పాఠశాల నూతన భవన నిర్మాణానికి సంబంధించిన దస్త్రం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. పార్టీ కోసం కేసులు పెట్టించుకుని జైలుకు కూడా వెళ్లొచ్చామన్నారు. వెల్దుర్తి సొసైటీ చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ మహానాడు కార్యక్రమంలో అందరూ కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరగడం శుభ పరిణామం అన్నారు. వెల్దుర్తి పట్టణంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం, పలు అభివృద్ధి పనులకై మహానాడులో నాయకులు తీర్మానం చేశారు. అనంతరం స్క్రీన్ పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని విన్నారు. అదేవిధంగా గోవర్ధనగిరి గ్రామంలో జిల్లా టిడిపి నాయకులు చెర్లకొత్తూరు పుల్లయ్య ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మిరెడ్డిపల్లి లక్ష్మిరెడ్డి, పుల్లగుమ్మి వెంకటేశ్వర్ రెడ్డి, గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు, మాజీ జెడ్పిటిసి ఐజయ్య, వీరభద్రుడు, బజారు, సుధాకర్, బాలరాజు,సుధాకర్ గౌడ్, శ్రీనాథ్, మైనారిటీ నాయకులు ఉస్మాన్, ఖాజా, ముల్లబషీర్, జాకీర్, రాఘవేంద్ర గౌడ్, రాంబాబు, క్లస్టర్, బూత్ ఇన్చార్జిలు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వసతలు కల్పించాలి

నందికొట్కూరు, మే 27, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని వసతులు కల్పించాలని, 30 నుండి 50పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా సిపిఐ చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలో



భాగంగా బుధవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రఘురాంమూర్తి ప్రభుత్వ ఆసుపత్రిపరిశీలన చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నియోగకవర్గ కేంద్రమైన నందికొట్కూరులో 50 పడకల ఆసుపత్రిగా మార్చి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్యసేవలతో పాటు క్యాజువాలిటీ విభాగం, ఆక్సిజన్ పైప్‌లైన్లు ఏర్పాటు చేసి జనరల్ మెడిసన్, చిన్న పిల్లల వైద్య విభాగం వంటి విభాగాలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసీ నాయకులు కురువ రమేష్, శేఖర్, అబ్దుల్ రెహమాన్, పోచయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెదేపా మహానాడు వేడుకలు..

పత్తికొండ, మే 27, ప్రభాతవార్త : నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా కొనసాగుతోంది. పత్తికొండ మండలం క్లస్టర్1 రమ్య రిసార్ట్ నందు నిర్వహించిన మహానాడు వర్చువల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే . ఈ.శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక,

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మహానీయుడు వి. గి. రామారావు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మహానాడు కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించారు. పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన 10 క్లస్టర్లలో పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి క్లస్టర్ కేంద్రంలో కార్యకర్తలకు భోజన సదుపాయాలు, త్రాగునీటి ఏర్పాట్లు చేసి మహానాడు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. అలాగే"మై టీడీపీ" యాప్ ద్వారా నియోజకవర్గం వ్యాప్తంగా 4007 కార్యకర్తలు,నాయకులు స్కాన్ చేసుకొని ఈ మహానాడు లో పాల్గొన్నారు.కర్నూలు పార్లమెంట్ పరిధిలోనే పత్తికొండ నియోజకవర్గం రెండవ స్థానంలో నిలవడం పార్టీ శ్రేణుల కృషికి నిదర్శనమని ఎమ్మెల్యే గారు కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.."తెలుగుదేశం పార్టీ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు.. ప్రజల ఆశయాల కోసం, పేదల అభ్యున్నతి కోసం, తెలుగు వారి ఆత్మగౌరవం కోసం స్థాపించబడిన మహోన్నత ఉద్యమం. అలాంటి పార్టీ మహానాడు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు ప్రతి కార్యకర్త తమ సొంత కార్యక్రమంలా భావించి విజయవంతం చేయడం చాలా ఆనందంగా ఉంది. మహానాడు ద్వారా పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజలకు అందించాల్సిన సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన నిర్ణయాలు చర్చించబడతాయి. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అలాగే యువ నేత నారా లోకేష్ బాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాటలో నడిపిస్తోంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ సంక్షేమం మరియు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తోంది. పత్తికొండ నియోజకవర్గ కార్యకర్తలు చూపిస్తున్న ఐక్యత, క్రమశిక్షణ, పార్టీ పట్ల నిబద్ధత రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తోంది. రేపు జరగబోయే మహానాడు కార్యక్రమంలో కూడా ప్రతి నాయకుడు, కార్యకర్త పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అబ్బర్వర్ పోలన్న ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డిజిటల్ మహానాడులో ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు

కౌతాళం, మే 27, ప్రభాతవార్త: కౌతాళం మండలం ఉరుకుంద, హల్వి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు పార్టీ నాయకులు జెండా ఆవిష్కరణ చేశారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి నిర్వహించిన డిజిటల్ మహానాడులో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. గ్రామానికి చెందిన తెలుగు తమ్ముళ్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హల్వి జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లిగయ్య, కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు, అడివప్ప గౌడ్, కుంభలూరు క్యాంప్ చిన్న పట్టాభి, కాత్రికి చంద్ర, ఉరుకుంద డిజిటల్ మహానాడులో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు తెలుగుదేశం సీనియర్ నాయకులు చెన్న బసప్ప, శివ మోహన్ రెడ్డి, కోటేష్ గౌడ్, సుధీర్ రెడ్డి, సతీష్ చౌదరి, కురుగోడు, దొడ్డన గౌడ, రమేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సోమన్న, రాజబాబు, సిద్దు, చిరంజీవి, మంజు, ఉరుకుంద అమావాస్య ఫంక్షన్ హాల్ పాల్గొన్న తెలుగుదేశం నాయకులు వెంకటపతి, సతీష్ నాయుడు, రాజు, టిప్పు సుల్తాన్, సాయిబాబా, చౌదరి బసవరాజ్, అయ్యప్ప, మాదేవా, గిరి, ముకన్న, కురువ ఈరేష్, రమేష్, రాజనంద, రామలింగ, మరియు కౌతాళం మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తుగా పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు

బనగానపల్లె, మే 27 ప్రభాతవార్త: మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు వచ్చి ఆర్థిక స్వావలంబన సాధించాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బుధవారం బనగానపల్లె నాలుగో సచివాలయంలో ఎం ఎస్ ఎం ఈ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల శిక్షణ కార్యక్రమం ముగింపు

సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఆయన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎం ఎస్ ఎం ఈ కోఆర్డినేటర్ సునీల, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఫక్రుబి, బ్యూటీషియన్ ట్రైనర్ మెహరాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగా మహిళలకు టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషియన్, అల్లికలు, నేత, ఎంబ్రాయిడరీ తదితర విభాగాల్లో నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ మహిళలు గతంలో ఇంటి పనులకే పరిమితమయ్యేవారని, ప్రస్తుతం వ్యాపారం, ఉద్యోగం, రాజకీయాలు, స్వయం ఉపాధి వంటి అనేక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళలు ధైర్యసాహసాలతో ముందుకు సాగి చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఆసక్తి చూపాలని సూచించారు. అలాంటి మహిళలకు ప్రభుత్వం నుంచి పూర్తి ప్రోత్సాహం అందుతుందని తెలిపారు.

ఓటరు మ్యాపింగ్‌లో ఖచ్చితత్వం పాటించాలి

నంద్యాల, మే 27, ప్రభాతవార్తప్రతినిధి : స్వచ్ఛమైన నిర్దిష్టమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో బాగంగా చేట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సిన్ రివిజన్)కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు రాజకుమారి స్వయంగా పరిశీలించారు. బుదవారము దొర్నిపాడు మండలంలోని గుండుపాల గ్రామ పరిదిలోని ఉపమాపతినగరు లో ఇంటింటికి వెళ్లి ఓటర్ల



వివరాలను తనికీ చేసి నమోదు ప్రక్రియపై అదికారులకు పలు సూచనలు చేశారు. ఈపసందర్బముగా మెట్టుపల్లి లక్ష్మి అనే మహిళ పేరు ప్రస్తుత ఓటర్ల జాబితాలో ఉండగా 2022 జాబితాలో లేకపోవడము గమనించిన కలెక్టరు సంబందిత వివరాలను అరా తీవారు అమెకు సంబందించి సెల్ఫ్ డిక్లరేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని సూచించగా అదికారులు అక్కడిక్కడే పూర్తి చేశారు. అలాగే అమె పుట్టినిళ్లు బనగానపల్లె మండలం వెంకటాపురము గ్రామమని తెలుసుకున్న కలెక్టరు అకర్కడి పోలింగు స్టేషన్ నంబరు 169లో ఉన్న ఓటరు వివరాలను పరివీలింఇచ కుటుంబ సభ్యుల వివరాలతతో సహ పూర్తి నివేదిక సమర్పించాలని అదికారులను కలెక్టరు అదేశించారు,. గుండుపాపల సచివాలయాన్ని సందర్శించిన కలెక్టరుసిబ్బందితో సమావేశమై ఓటరు మ్యాపింగ్ ఫిల్డ్ సర్వే విదానం సెన్సస్ ప్రక్రియ అమలుతీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరదిలో సెన్సస్ ప్రక్రియ మరింత సమర్దవంతము నిర్వహించాలని సూచించారు. ఫిల్డ్‌స్థాయిలో సిబ్బంది పనితీరు ఇంటింటి ధృవీకరణ విదానము ఓటరు మ్యాపింగ్ ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరు అదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పారదర్శకంగా తప్పులు లేనిఓటర్ల జాబితా తయారు చేయాలని సూచించారు అలాగే ఎన్ని ప్రక్రిలో వినయోగిస్తున్న పియంయూ యాప్ పనితీరు డేటా నమోదు విదానం సాంకేతికసమస్యలపై కూడాసిబ్బందిని అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం - జేసి

తుగ్గలి, మే 27,ప్రభాతవార్త: ప్రజల సమస్యలను స్తానికంగానే వేగంగా పరిష్కారించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్లా ఖమర్ పేర్కొన్నారు. బుధవారం మండలం లోని జొన్నగిరి జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన ప్రజా వేదిఒక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి



వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జొన్నగిరి, పగిడిరాయి, గుత్తి ఎర్రగుడి గ్రామాలకు చెందిన రైతులు భూ వివాదాలు, పాస్‌బుక్‌లు, హద్దుల నిర్ధారణపై జేసీకి వినతి పత్రాలు అందజేశారు. సమస్యలను పరిశీలించిన ఆయన రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా గ్రామాల్లోనే త్వరిగతిన పారదర్శకంగా పరిష్కారించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సర్వే ప్రక్రియలను వేగవంతంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ ఓబులేషు, తహసిల్దార్ రవి, డిప్యూటి తహసిల్దార్ సుదర్శనం, సర్వేయర్ సుధాకర్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు.. ప్రాధాన్యం..!

(మొదటి పేజీ తరువాయి) : మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలను ఆమె అభినందించారు. తెలుగుదేశం పార్టీలో ప్రారంభం నుంచే మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు మహిళా రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తీసుకున్న నిర్ణయాలు మహిళా సాధికారతకు బాటలు వేసాయని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న దీపం పథకం, స్వయం సహాయక సంఘాల బలోపేతం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, "తల్లికి వందనం" పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం వంటి కార్యక్రమాలను వివరించారు. ఆర్టీసీలో డ్రైవర్, కండక్టర్ పోస్టుల్లో కూడా మహిళలకు అవకాశాలు కల్పించడం మహిళా సాధికారతకు నిదర్శనమన్నారు. మహానాడు కార్యక్రమాలను ఈసారి డిజిటల్ విధానంలో క్లస్టర్ వారీగా నిర్వహించడం కొత్త విధానానికి నాంది పలికిందని గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ శ్రేణులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నాయని తెలిపారు.

జల హారతితో.. కుంటలకు జలకళ

(మొదటి పేజీ తరువాయి) : వర్షపు నీరు చేరక రైతులు పలు ఇబ్బందులు పడేవారు..దీనికి తోడు చెరువు మొత్తం పూడికతో నిండిపోవడంతో కురుస్తున్న వర్షాలకు కొద్దిపాటి నీరు చేరి బయటకు వెళ్లేవి.. కాగా జిల్లా కలెక్టర్ స్పందించి చిన్నభూంపల్లిలో ఉండే చెరువును సందర్శించి జలధార–జలహారతితో పనులు చేపట్టడంతో నేడు వర్షానికి చెరువు నిండి నీటితో కళకళలాడుతోందని ఆయా గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్ సిరికి కృతజ్ఞతలు తెలిపారు..ఇరిగేషన్ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ఆదోని సబ్‌కలెక్టర్ మధు సూదన్‌రెడ్డి, డ్వామా పిడి నరసింహారెడ్డి, ఇరిగేషన్ డీఈ కిష్టప్ప, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడీవో బాషా, ఏపివో ఖాలీక్అహ్మద్, డిప్యూటి ఎంపిడివో ఈశ్వరయ్యస్వామి, గ్రామకార్యదర్శి సోమన్న, ఆయా శాఖలఅధికారులు, పాల్గొనా న్నరు..

అభివృద్ధి పథంలో.. రాష్ట్రం..!

(మొదటి పేజీ తరువాయి) : పెట్టుబడులకు జైరాజ్ స్టీల్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. ఇప్పటికే ఓర్వకల్లుకు అగస్త్య, రిలయన్స్ సంస్థల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సెమీ కండక్టర్ 2.0 విధానాన్ని తీసుకువస్తే ఓర్వకల్లుకు రూ.23 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. మంత్రి నారా లోకేష్‌తో కలిసి కృషి చేసి ఈ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ప్రభుత్వం సంస్థలతో చేసుకున్న అవగాహన ఒప్పందాలు కార్యరూపం దాల్చేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావాలనే ఉద్దేశంతో వైసీపీ విష ప్రచారం చేస్తోందని ఆరోపించారు. లేనిది ఉన్నట్లు చూపించడం ఆ పార్టీ నైజమన్నారు. తెలుగుదేశం పార్టీ పేరు చెబితే ఢిల్లీలో గౌరవం లభిస్తుందని, టిడిపి నాయకుడిగా చెప్పుకోవడం గర్వంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం కొనసాగితే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని తెలిపారు. కర్నూలులో వైసీపీ పరిస్థితి సొంత పార్టీ నాయకుల ఆడియోల ద్వారానే బయటపడింద న్నారు. ప్రజలకు వైసీపీ కుట్ర రాజకీయాలను వివరించాలని క్యాడర్‌ను కోరారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజల్లో మంచి పేరు ఉన్న నాయకులకే కార్పొరేటర్ టికెట్లు ఇస్తామని, సర్వేల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. కర్నూలు నగరంలో రహదారుల విస్తరణ, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల గాలివానలతో భారీ వర్షాలు కురిసిన సమయంలో అధికారులను అప్రమత్తం చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. కర్నూలు ప్రజలకు ఎల్లప్పుడూ మేలు చేయాలనే ఆలోచనతో పనిచేస్తానన్నారు. సి. క్యాంపు ప్రభుత్వ క్వార్టర్స్ ప్రాంతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కానుందని, దాంతో నగర అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. అనంతరం నగరంలోని వివిధ క్లస్టర్లలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు.

శ్రీ కంబగిరి లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో బీసీ ఇందిరా రెడ్డి

బనగానపల్లె, మే 27 ప్రభాతవార్త: సంజామల మండలం పేరుసోముల గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ కంబగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి 16వ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని

ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాక సామాజిక ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెండింగ్ రెవెన్యూ అంశాలపై అధికారులకు ఆర్‌డీవో దిశానిర్దేశం

బనగానపల్లె, మే 27, ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌డీవో వై నరేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సెన్సస్ విధులు, రెవెన్యూ సబ్జెక్టులు, పెండింగ్ దరఖాస్తులు, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై గ్రామ



రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌డీవో మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో వచ్చే భూ సంబంధిత సమస్యలను సమయానికి పరిష్కరించి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పెంచేలా పనిచేయాలని పేర్కొన్నారు. అలాగే సెన్సస్‌కు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని, ప్రతి అంశంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. రెవెన్యూ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఆర్ఐ ప్రవీణ్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ శేషాద్రి దేవిడ్, ఏఒ,వీఆర్వోలు పాల్గొన్నారు.

మాన్యం భూముల కౌలు వేలం పాటలు

రుద్రవరం, మే 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్నకంబలూరు గ్రామంలో వెలసిన శ్రీచెన్నకేశవస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలకు సంబంధించిన మాన్యం భూములకు గోస్పాడు గ్రూప్ దేవాలయాల ఈవో వీరయ్య బుధవారం కౌలు వేలం పాటలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరెండు దేవాలయాలకు సంబంధించి 50 ఎకరాలకు పైగా భూములున్నాయన్నారు. ఈభూములకు కౌలు వేలం నిర్వహించగా రూ.4,90,00 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత ఏడాది కంటే ఈఏడాది రూ.75 వేలు ఆదాయం తగ్గిందన్నారు. వేలం పాటల్లో వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చుచేయడం జరుగుతుందని ఈవో వీరయ్య తెలిపారు. ఆలయ గోపురం, స్లాబ్, ప్రహరి గోడ నిర్మాణ పనులు చేపట్టేందుకు దేవాదాయశాఖకు నివేదికలు పంపడం జరిగిందన్నారు. సీజెఎఫ్ కింద రూ.14 లక్షలు ఆలయం తరుపున చెల్లిస్తే ప్రభుత్వం రూ.56 లక్షల నిధులను మంజూరు చేస్తుందని మొత్తం రూ.70 లక్షల నిధులతో ఆలయ నిర్మాణం చేపట్టేందుకు త్వరలో టెండర్లు నిర్వహించడం జరుగుతుందని టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ మూడు నెలల్లో గుడి నిర్మాణ పనులు చేయడం జరుగుతుందని ఈవో తెలిపారు. ఈవేలం పాట కార్యక్రమంలో కోవెలకుంటు–2 ఈవో బాల చెంచన్న, దేవాలయాల సిబ్బంది, గ్రామ టీడీపీ నాయకుడు జంగా పెద్ద పుల్లారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మహానాడులో విషాదం..

గుండెపోటుతో టిడిపి కార్యకర్త మృతి

: బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: టిడిపి ఇన్‌ఛార్జ్ ఎన్.రాఘవేందర్ రెడ్డి

కర్నూలు సిటీ, మే 27, ప్రభాతవార్త : కోసిగి మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మహానాడు వర్చువల్ కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కందుకూరు గ్రామానికి చెందిన టిడిపి చురుకైన కార్యకర్త ధోవి ఈరయ్య (35) పసుపు చొక్కా ధరించి, ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే, ప్రోగ్రామ్ ప్రారంభమైన కొద్దిసేపటికే ఆయనకు ఛాతిలో తీవ్రమైన నొప్పి వచ్చింది. తోటి నాయకులు ఆయనను వెంటనే కోసిగి ప్రభుత్వ



ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఈరయ్య గుండెపోటుతో మృతి చెందినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఇబ్రహీం ధృవీకరించారు. పార్టీ పండుగలాంటి వేడుకకు వచ్చి కార్యకర్త అకాల మరణం చెందడంతో మహానాడు ప్రాంగణంలో విషాదఛాయలు అలముకున్నాయి.

కుటుంబానికి అండగా ఉంటాం.. : విషయం తెలుసుకున్న మంత్రాలయం టిడిపి ఇన్‌ఛార్జ్ ఎన్. రాఘవేందర్ రెడ్డి తీవ్ర సంతాపం ప్రకటించారు. పార్టీ ఒక చురుకైన తమ్ముడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువనేత ఎన్. రాకేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు రామిరెడ్డి, మాజీ సర్పంచ్ ముత్తురెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాడిగని అయ్యన్న, మాజీ జడ్పిటిసిలు తోవి రామకృష్ణ, జక్కని వెంకటేష్ ,వక్రాణి వెంకటేష్, కోసిగయ్య ,ఈరన్న, రామిరెడ్డి, అయ్యన్న, నారాయణ తదితర నేతలు ఆసుపత్రికి చేరుకుని ఈరయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. వీరయ్య మృతదేహానికి టిడిపి యువ నాయకులు రాకేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు. ఈ విషయాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి ఆర్థికంగా పూర్తి అండగా ఉంటామని నేతలు హామీ ఇచ్చారు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆసుపత్రిలో భార్య లక్ష్మి , మృతుడు అన్న రామిరెడ్డి రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

రాష్ట్ర అభివృద్ధే.. ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం

: మహానాడులో ఉరకలేస్తున్న తెలుగు తమ్ముళ్లు : టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్

హొళగుంద, మే 27, ప్రభాతవార్త; రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి ధ్యేయమని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలకేంద్రమైన హొళగుంద క్లస్టర్-1 ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో, హెబ్బటం క్లస్టర్-2లో మహానాడు కార్యక్రమాన్ని టీడీపీ పార్టీ మండల కన్వీనర్ డా.తిప్పయ్య ఆధ్వర్యంలో డిజిటల్ వేదికలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కలిసికట్టుగా వీక్షించారు. ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మహానాడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పసుపు రంగు బట్టలతో, పసుపు జెండాలతో మార్మోగింది. టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం కీ.శే. నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, టీడీపీ ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్, రైస్‌మిల్ మురళీ, యువ నాయకులు రాజేంద్రగౌడ్‌లు మాట్లాడుతూ టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన అడుగుజాడల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని నిరంతరం అభివృద్ధికై కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాదన్నారు. మహానాడు వేదికపై రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, రైతుల ఇబ్బందులు, మహిళల భద్రత, నిరుద్యోగుల సమస్యలు తదితర వాటిపై చర్చించారు. రాబోవు రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించే దుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యువతలో రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. మహానాడు కార్యక్రమంలో అందరికీ ఆదర్శం గా నిలుస్తుందన్నారు. పార్టీ నేతలు, అధినేత చెప్పిన విషయాలను ఆచరణలోకి తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. మండలంలోని తెలుగు తమ్ముళ్లు పెద్ద ఎత్తున మహానాడు కార్యక్రమాన్ని వీక్షించేందుకు తరలిరావడంతో ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో నూతన ఉత్తేజం ఉర్రూతలూగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పంపాపతి, నాయకులు దిడ్డి వెంకటేష్, దుబ్బ ఎర్రిస్వామి, అశోక్, టీడీపీ మండలాధ్యక్షులు బకాడి వీరేష్, టీడీపీ మైనార్టీ నాయకులు ముల్లా మోహిన్, అబ్దుల్ రహమాన్, వైకుంఠం యువసేన గిరి, డైరెక్టర్ దుర్గప్ప, తోక వెంకటేష్, అశోక్, వాయిద్, సర్పంచ్ సుధాకర్, వందవాగిలి శేషప్ప, గజ్జహళ్లి నభిరసూల్, గాదిలింగ, ఎల్లార్తి చిదానంద, సర్దార్, అశోక్, పెద్దహ్యాట టీడీపీ యువ నాయకులు బి.కె.వీరేష్, రాము, మల్లికార్జున, వీరేష్,మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతి చెందిన ఉపాధికూలి ప్రదీప్ కుటుంబానికి రూ.25లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి - వ్యాకాస

పగిడ్యాల, మే 27, ప్రభాతవార్త : నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పగిడ్యాల గ్రామవాసి ఉపాధికూలి గుండెపోటుతో మృతి చెందిన పెరుమాళ్ళ ప్రదీప్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వం స్పందించి తక్షణమే రూ.25లక్షలు ఆర్థికసహాయం అధించాలనీ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి పక్కీర్‌సాహెబ్ డిమాండ్ చేశారు. ప్రదీప్‌కుమార్ కుటుంబానికి రూ.25లక్షలు ఆర్థిక సహాయం అధించాలనీ ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ, ఏఓ నాగేంద్ర కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.మృతుడి పిల్లలకు ఉచితవిద్య అందించాలనీ,వారి కుటుంబానికి జీవనోపాధికోసం ఔట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామనీ వారుహెచ్చరించారు.మహిళా సంఘం మండల నాయకురాలు ఉశేనమ్మ, నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మధు, లలితమ్మ, పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుదేశం పార్టీ మహానాడు ప్రారంభము

పగిడ్యాల, మే 27, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే మహానాడు 2026,మే 27,28 తేదీల లో హైబ్రిడ్ (పర్చువల్) విధానం నంద్యాలజిల్లా పగిడ్యాలలో బుధవారం తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ఘనంగా మహానాడు కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా బస్టాండులో తెలుగుదేశం పార్టీ జెండాను పగిడ్యాల క్లస్టర్ ఇన్‌చార్జ్ పుల్యాల శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసురెడ్డి, బూత్ క్లస్టర్ ఇన్‌చార్జ్ బొగ్గుల దామోదరెడ్డిలు ఆవిష్కరించారు. తెలుగుదేశం జిందాబాద్, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి. నారాలోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అని నినాధాలు చేశారు. ఊరేగింపుగా మహానాడువేదికకు చేరుకున్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళ్ళుఅర్పించారు. పర్చువల్ విధానంలో నిర్వహించిన మహానాడు ఉత్సాహంగా తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు. మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, సీనియర్‌టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖరరెడ్డి పర్యవేక్షించారు. క్లస్టర్ ఇన్‌చార్జ్ పుల్యాల శ్రీనివాసరెడ్డి అలియాస్ వాసురెడ్డి, కో- క్లస్టర్ ఇన్‌చార్జ్ మద్దిలేటి గౌడు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు లోకానందరెడ్డి, డాక్టర్ పిట్లల నాగేషులు, పగిడ్యాల సింగిల్ విండో అధ్యక్షుడు ,బూత్ క్లస్టర్ ఇన్‌చార్జ్ బొగ్గుల దామోదరెడ్డి,బూత్ ఇన్‌చార్జ్ గంగిరెడ్డిగారి సత్యనారాయణరెడ్డి, నెహ్రూనగర్ మాజీ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి, కుటుంబసాధికార సారధులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూతు కన్వీనర్లు, గ్రామకమిటీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య -ఎంఈఓ

తుగ్గలి, మే 27, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి వసతులు, నాణ్యమైన విద్య అందుబాటులో ఉన్నాయని ఎంఈఓ-2 వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన తుగ్గలిలో బడి పిలుస్తోంది ప్రచారరథం కార్యక్రమం ద్వారా తల్లి దండ్రులకుఅవగాహన కల్పించారు. ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు మాట్లాడుతు బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు తల్లికి వందనం, విద్యా కానుక వంటి ఎన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు.తల్లిదండ్రులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు.మద్దికేర ఎంఈఓ రంగస్వామి, కో-ఆర్డీనేటర్ బాపూజీ, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీలు సిబ్బంది పాల్గొన్నారు.

వెలుగోడులో మహానాడు ప్రత్యక్ష ప్రచారం

వెలుగోడు, మే 27, ప్రభాతవార్త: టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని వెలుగోడు పట్టణంలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ స్క్రీన్‌పై ఘనంగా వీక్షించారు. టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ అన్నారపు శేషిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముల్లా అబ్దుల్ కలాం, సీనియర్ నాయకులు అమీర్ పంజా, క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్‌ఖాన్, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, హిదాయత్ అలీఖాన్,అసార్ వజీర్, మాజీ ఎంపిపి ఎల్లాల కృష్ణుడు పాల్గొని మహానాడు సందర్భంగా టిడిపి జెండాను ఆవిష్కరించారు.ఉదయం 10 గంటల నుండి పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చి మహానాడు వేడుకలు తిలకిస్తూ నారాచంద్రబాబునాయుడు,లోకేష్ ప్రసంగాలకు కార్యకర్తలు జయ జయ ధ్వనాలుచేశారు.సయ్యద్‌బాష,రెహమాన్,తెలుగు జంబులయ్య,హుస్సేన్,చమన్, సుఫియాన్, సయ్యద్ ముజీబ్, ఖాజా మొయిద్దీన్, వివిధ గ్రామాల నుండి టిడిపి అభిమానులు తరలి వచ్చారు.

ఆస్పరి లో డిజిటల్ మహానాడు

ఆస్పరి,మే 27,ప్రభాతవార్త: టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రమైన ఆస్పరిలో క్లస్టర్-7 ఆర్‌జెఆర్ పంక్షన్ హాలులో కైరుప్పల గ్రామంలో క్లస్టర్.8 విరుపాక్షిరెడ్డి ఫంక్షన్ హాలులో ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు మాజీ సొసైటి డైరెక్టర్ కృష్ణయాదవ్, టిడిపి మండల కన్వీనర్ గోవిందప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళీలు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేష్, సొసైటి చైర్మన్ రత్నమ్మ, డైరెక్టర్ సంజన్న, మండల ప్రధాన కార్యదర్శి శేషాద్రినాయుడు, ఎంపిటిసి నరసప్ప, రహంతుల్లా, మాజీ సర్పంచ్ వరదరాజులు, తిమ్మన్న, శ్రీనువాసుగౌడ్, ఉచిరప్ప, రాజ్కుమార్, శ్రీనువాసలు, నారాయణప్ప, గోపాల్, రవిరెడ్డి, శేషిరెడ్డి, తిమ్మప్పచౌదరి పాల్గొన్నారు.

ఉచిత న్యాయవాదులతో కేసులు పరిష్కరించుకోండి

ఆదోనిలీగల్, మే 27, ప్రభాతవార్త; నేటి సమాజంలో ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, జైలులో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలు న్యాయవాదిని ఏర్పాటు చేసుకునే స్తోమత లేకుంటే వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేసే వెసులుబాటు న్యాయసేవాదికార సంస్థ కల్పిస్తుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీల వెంకటశేషాద్రి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆదోని పట్టణంలోని సబ్‌జైలును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముద్దాయిలకు మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయసేవలు, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు ఉచిత సేవలు అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ ముందుంటుందన్నారు. ముద్దాయిలకు అందిస్తున్న ఆహారాన్ని, సరుకులను పరిశీలించారు. ముద్దాయిల జైలు గదులను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వైద్యుడు విష్ణు, జైలు విజిటింగ్ లాయర్ నవీన్‌కుమార్‌రెడ్డి, జైలు సూపరింటెండెంట్ రాజశేఖర్, స్థానిక సిబ్బంది రమాదేవి, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా మైదానం, మినీ స్టేడియం మంజూరు చేయాలి

దేవనకొండ, మే 27, ప్రభాతవార్త; దేవనకొండ మండలానికి క్రీడా మైదానం, మినీ స్టేడియం మంజూరు చేయాలని టీడీపీ దేవనకొండ మండల ప్రధాన కార్యదర్శి కాకర్ల శాంతికుమార్ బుధవారం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సాప్) చైర్మన్ అనిమిని రవినాయుడిని కోరారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ పార్టీ సెంట్రల్ కార్యాలయంలో సాప్ చైర్మన్‌ను కలిసి మండలంలో యువత సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కాకర్ల శాంతికుమార్ మాట్లాడుతూ మండలకేంద్రమైన దేవనకొండలో ఇప్పటివరకు ప్రభుత్వ క్రీడా మైదానం లేకపోవడం యువతకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. మండల జనాభాలో 40 శాతానికి పైగా యువత ఉన్నప్పటికీ సరైన క్రీడా వసతులు లేక గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశాలను కోల్పోతున్నారని తెలిపారు. యువతను చెడు వ్యసనాల నుంచి దూరం చేసి క్రీడలవైపు ప్రోత్సహించేందుకు, అలాగే భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేసేందుకు మండలకేంద్రంలో సమీకృత క్రీడా ప్రాంగణం/మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ అంశాన్ని సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

మహానాడు వర్చువల్‌లో 2000మంది వీక్షణ

కోవెలకుంట్ల, మే 27, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా వర్చువల్ విదానములో మహానాడు కార్యక్రమము నిర్వహించగా కోవెలకుంట్లలో ఈ విదానములె మహానాడు కార్యక్రమాన్ని 2000 మంది వీక్షించారు.2026 సంవత్సరము మహానాడు కార్యక్రమము తొలిసారిగా వర్చువల్ విదానములో సందర్శకులు చూసే విదానము చేపట్టారు. గతంలో వ్యవ ప్రయాసులు పడి వందల కిలోమీటర్లు వెళ్లి చూసే విదానమునకు స్వస్తి పలికి ఈ విదానము ప్రవేశపెట్టగా కోవెలకుంట్ల మండలంలోని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి రెండుచోట్ల ఏర్పాటు చేసిన వర్చువల్ విదానముద్వారా 2000మంది మహానాడు కార్యక్రమము వీక్షించారు.పట్టణంలోని విఆర్‌యస్‌ఆర్ ఫంక్షన్ హాల్లో గుల్లదుర్తి గ్రామానికి చెందిన రవీంద్రానాదరెడ్డి (రవిరెడ్డి) సార్థ్యంలో ఈ వర్చువల్ కార్యక్రమ వీక్షించారు. అలాగే పట్టణ ప్రజల కోసం స్థానిక పేరా శ్రీదరరెడ్డి ఫంక్షన్ హాల్లో సాదిరదిన్నె సుబ్బారెడ్డి సార్థ్యంలో ఈ మహానాడు వీక్షణను తిలకించారు.బుచ్చన్న,గోవిదిన్నె బాలరాజు, తెలుగు దేశం పార్టీ జిల్లా అదాకార ప్రతినిధియస్‌ఎ గఫూర్(ప్రగతి యస్‌ఎ గఫూరు,గడ్డం అమనారదరెడ్డి నాగేశ్వరెడ్డి, గువ్వల సుబ్బారెడ్డి, కర్రిమద్దెల నాగేంద్రబాబు, మండల తెలుగు దేశం పార్టీ అద్యక్షులు అమడాల మద్దిలేటి, కలుగొట్ల గడ్డంనాగారునరెడ్డి బిజినవేముల వుశేనయ్య, లింగాల నాయుడు, వల్లంపాడు జగదీశ్వరరెడ్డి, వెలగటూరు ధనుంజయ్‌యాదవ్, వేలాది మంది మహిళలు ,పురుషులు పాల్గొన్నారు.

మినిమహానాడు సంబరాల్లో శ్రీశైలం తేదేపా తమ్ముళ్లు

శ్రీశైలంప్రాజెక్టు, మే 27, ప్రభాతవార్త : తేదేపా మినిమహానాడు సంబరాల్లో బాగంగా శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుదువారంనాడు సుండిపెంట కాలనీలో బైక్ ర్యాలిని నిర్వహించారు. తేదేపా వ్యవస్థపకులు స్వర్గియ నందమూరి తారకరామారావు విగ్రహంనకు పూలమాలలు వేసి నాయకులు నివాళాలు అర్పించారు. ఈ ర్యాలి శ్రీశైలం మండలం తేదేపా ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి పర్యవేక్షణలో విజయవంతంగా సాగింది. పసుపు జెండాలతో కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక రెడ్ల కల్యాణ మండపంలో తేదేపా కార్యకర్తలు, క్లస్టర్లు, భూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేం చేసారు. ఈ సందర్బంగా తేదేపా శ్రీశైలం మండలం ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే మినిమహానాడు కార్యక్రమం పార్టి కేడర్‌ను ఎంతో ఉత్తేజపరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల నాయకులు నాగేళ్ల సురేష్, జుల్యానాయక్, శ్రీనివాసరెడ్డి, ఉమా, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా టి.డి.పి మహానాడు వేడుకలు

క్రిష్ణగిరి, మే 27, ప్రభాతవార్త : క్రిష్ణగిరి మండలంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మహానాడు వేడుకలు వర్చువల్ డిజిటల్ విధానంలో ఘనంగా ప్రారంభం అయినాయి. కంభాలపాడు 7వ క్లస్టర్ నందు కంభాలపాడు, కోయిలకొండ, కటారుకొండ, బోయబొంతిరాళ్ల, లక్కసాగరం,చుంచు ఎర్ర గుడి,చిట్యాల గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ క్లస్టర్‌ను మండల టి.డి.పి తెలుగు యువత నాయకులు రఫీసాహెబ్ పర్యవేక్షించారు. క్రిష్ణగిరి 8వ క్లస్టర్ నందు పోతుగల్లు, ఆగవేలి, ఎరుకలచెర్వు, క్రిష్ణగిరి, సోత్రం ఎర్రగుడి, అమకతాడుటి, గోకులపాడు పంచాయితీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ క్లస్టర్‌ను రాష్ట్ర ఉప్పర సంఘం రాష్ట్ర డైరెక్టర్ ఎల్వీ ప్రసాదు పర్యవేక్షించారు. మండల ఉపాధ్యాక్షులు చిట్యాల శ్రీధర్ గౌడు, క్రిష్ణగిరి సొసైటీ చైర్మన్ కె.యి శేషాద్రి, కోయిలకొండ సొసైటీ చైర్మన్ నక్కనాగరాజు, చుంచు ఎర్రగుడి ప్రకాశ్‌గౌడు, గుడెంపాడు సత్యమయ్య, రైతుసంఘం అధ్యక్షుడు శేఖర్‌గౌడు,మెహన్‌గౌడు,ఆలంకొండ లక్ష్మి నారాయణ, కటారుకొండ రవి,పందిర్లపల్లె మెహన్,తెగదొడ్డి ధర్మరాజు, లాలుమాను పల్లె కాలెసాహెబ్, పోతుగల్లు సోమలింగన్నగౌడు ఎర్రబాడు జయరాముడు,జి.మల్లాపురం బ్రహ్మయ్య,ఆగవేలి వెంకటేశుగౌడు, ఎరుకల చెర్వు నరసింహ, క్రిష్ణగిరి సుభాను, మన్నెకుంట మాధవస్వామి, గిడ్డయ్య, తొగర్చెడు శివరాముడు, రామాంజినేయులు, టి.గోకులపాడు లతీఫ్,గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహానాడు కార్యక్రమం

గడివేముల, మే 27, ప్రభాతవార్త; మండలంలోని రెండు క్లస్టర్లలో టీడీపీ పార్టీ మహానాడు కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏడవ క్లస్టర్ మంచాలకట్ట గ్రామంలో క్లస్టర్ కన్వీనర్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి,కో కన్వీనర్ బత్తుల సుభద్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. 8వ క్లస్టర్ మండలకేంద్రమైన గడివేములలో శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో క్లస్టర్ కన్వీనర్ సింగిల్ విండో అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, కో కన్వీనర్ జయప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రెండు క్లస్టర్లలో ఏర్పాటు చేసిన వర్చువల్ మహానాడు ఓ పండగ కార్యక్రమంలా ఘనంగా జరిగింది. మహానాడు కార్యక్రమం టీడీపీ పార్టీ జెండాను ఆవిష్కరించి టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగిన టీడీపీ సీనియర్ కార్యకర్తలకు మహానాడు వేదికలో మాజీ మండలాధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, మండల కన్వీనర్ పంట దిలీప్‌కుమార్‌రెడ్డి పూలమాలలతో శాలువాతో సత్కరించారు. వర్చువల్ ద్వారా జరిగిన మహానాడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాన్ని వీక్షించారు. గడివేముల మంలంలో 7, 8 క్లస్టర్లలో జరిగిన మహానాడు కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు,నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీడీపీ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు వంగాల వెంకటేశ్వర్‌రెడ్డి, కృష్ణ యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, సుగుణ చారి, గిరిబాబు, యుగంధర్‌రెడ్డి, ఒడ్డు లక్ష్మీదేవి, ఒడ్డు ప్రశాంతి, సుభద్రమ్మ,హైమావతమ్మ,రాజునాయక్, గణేష్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నాగేశులు, బాల రంగారెడ్డి, రమణారెడ్డి, షణ్ముఖరెడ్డి, మాజీ సర్పంచ్ జమాల్‌బాషు, ఎస్సే రఫిక్, ఫారుక్, వలి,సుదర్శన్‌రెడ్డి,రామచంద్రారెడ్డి,కంది శ్రీనివాసులు,ఈశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్ హర్షణీయం

కర్నూలు విద్య, మే 27, ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బుధవారం మహానాడులో విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ప్రకటించడాన్ని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య హర్షం వ్యక్తం చేస్తుందని సంస్థరాష్ట్రమాజీ అధ్యక్షులు వెంకటరామరాజు అన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో అమోదం పొందనప్పటికి తెలుగుదేశం పార్టీ మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పడం ఆ పార్టీకి మహిళా సాధికారత పట్ల గౌరవం అని రామరాజు తెలిపారు.టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబు నాయుడుకు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు నారాలోకేష్‌కు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణసంక్షేమ సమాఖ్య తరుపున ధన్యవాదాలు తెలిపారు.

హనుమంతు గుండంలో మిస్సింగ్ కేసు నమోదు

కొలిమిగుండ్ల, మే 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని హనుమంతుగుండం గ్రామానికి చెందిన సన్నబోయిన చిన్న గుర్రప్ప కుమారుడు పెద్ద పుల్లయ్య 23-03-2026న అనారోగ్య కారణాల వల్ల కడప రిమ్స్ అసుపత్రిలో చూపించుకోవడానికి ఇంటి నుండి బయలుదేరి వెళ్లి ఇప్పటి వరకు ఇంటికి తిరిగిరాలేదని గురువారం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో పెద్దపుల్లయ్య భార్య సన్నబోయిన మహేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసులు తెలిపారు.

కొలిమిగుండ్లలో హబ్రిడ్ మహానాడు



కొలిమిగుండ్ల, మే 27, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గుహల వద్ద కళ్యాణమండపంలో హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి క్లస్టర్ ఇంచార్జీ, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమానికి మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, హనుమంతుగుండం సింగిల్ విండో అధ్యక్షుల శివారెడ్డి, కామిని భాస్కర్‌రెడ్డి, తోట శివారెడ్డి, గూలి నాగేశ్వర్‌రెడ్డి, ప్రసాద్, అన్ని గ్రామాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలో ప్రధమ స్థానం సాధించిన వడ్డెమాను జట్టు

జూపాడుబంగ్లా, మే 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని పి.లింగాపురం గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి వడ్డెమాను జట్టు దక్కించుకోగా రెండవ స్థానంలో సాంబవరం, మూడవ స్థానాన్ని తాడిపత్రి జట్టు, నాలుగవ స్థానాన్ని పి.లింగాపురంజట్టు దక్కించుకుంది. విజేతలకు దాతలు మొదటి బహుమతి బైరెడ్డి సిద్ధార్థరెడ్డి రూ.20 వేలు, రెండవ బహుమతి డా.ధారా సుదీర్ రూ.15 వేలు, మూడవ బహుమతి బొబ్బిటి బ్రదర్స్ రూ.10 వేలు, నాలుగవ బహుమతి నూనెపల్లి రమణరెడ్డి రూ.5 వేలు అందించారు. మొత్తం 35 జట్లు పాల్గొన్నాయి. క్రీడాకారులకు భోజన వసతి శ్రీధర్‌రెడ్డి రూ.15 వేలు అందజేశారు. ఈ బహుమతులను కేశవరెడ్డి నాగార్జునరెడ్డి జట్లకు అందజేశారు. హార్షవర్ధన్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, లింగారెడ్డి, శేఖర్‌రెడ్డి, నారాయణ, ఓబులేషు, బుజ్జి, వెంకటస్వామి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం..

ఆదోనిటౌన్, మే 27, ప్రభాతవార్త ; ప్రజా సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ధ్యేయమని టీడీపీనాయకులు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. బుధవారం చేపట్టిన మహానాడు కార్యక్రమ డిజిటల్ వేదికలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కలిసికట్టుగా వీక్షించారు.మండలంలోని అన్ని గ్రామాల నుంచి టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, పసుపు రంగు బట్టలతో, పసుపు జెండాలతో మార్మోగింది. టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం కీ.శే. నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులుఅర్పించారు.పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, అబ్జర్వర్ కేశవరెడ్డి, సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు,యువనేత మారుతినాయుడు పాల్గొని మాట్లాడారు. మహానాడు వేదికపై రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, రైతుల ఇబ్బందులు, మహిళల భద్రత, నిరుద్యోగుల సమస్యలు తదితర వాటిపై చర్చించారు. రాబోవు రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యువతలో రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ నేతలు, అధినేత చెప్పిన విషయాలను ఆచరణలోకి తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. నాయకులు రామకృష్ణ, శ్రీకాంత్‌రెడ్డి, అప్సర్‌బాషు, మారుతినాయుడు, సిద్ధార్థనాయుడు, భూపాల్‌చౌదరి పాల్గొన్నారు.

తొలిరోజు మహానాడు విజయవంతం

నందవరం, మే 27, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ అదేశాల మేరకు, ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకొని నందవరం గ్రామ భీమ లింగేశ్వర కళ్యాణమండపంలో బుధవారం తొలిరోజు మహానాడు కార్యక్రమం విజయవంతం చేశారు. ఈకార్యక్రమాన్ని కెడిసిసి సొసైటి బ్యాంకు చైర్మన్ గాజుల గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పార్టీ ధ్వజాన్ని ఎగురవేస్తు అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి టీడీపీకార్యకర్తలు భారీఎత్తున హాజరయ్యారు. మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్, పెద్దకొత్తిలి గజేంద్రరెడ్డి, హాల హర్వి గోవర్ధన్‌రెడ్డి, ముగతి భార్గవ్, అడ్వకేట్ నర్సి రెడ్డి, కొండారెడ్డి తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన మహానాడు వేడుకలు

మహానంది, మే 27, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మహానాడువేడుకలు బుధవారం మహానందిలో ఘనంగా ప్రారంభమయ్యాయి.శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు మండల టీడీపీ అధ్యక్షులు కంచర్ల శివశంకర్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జీ నరాల మౌలీశ్వర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి కెసికెనాల్ ప్రాజెక్టు డైరెక్టర్ బన్నూరు రామలింగారెడ్డి హాజరయ్యారు. మహానందిలోని కమ్మసత్రంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి వందల సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా టీడీపీ పార్టీ జెండాను అవిష్కరించారు. అంతకు ముందు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం బన్నూరు రామలింగారెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి వారి కోసం ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షులు శ్యామల జనార్ధన్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు ఉల్లి మధు, మాజీ ఎంపీపీ నాగభూపాల్‌రెడ్డి, మహిళా నాయకురాలు ఉమా దేవి, గడ్డం నాగపుల్లయ్య చౌదరి, వేమూరి కేశాలు, మిద్దె చంద్రశేఖర్, మారెడ్డి సుబ్రమణ్యం, పాశం రాజా, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, సుదర్శన్‌రెడ్డి, పాశం శీను, రవిస్వామి, మహేశ్వర్‌రెడ్డి, శశికళ కొండారెడ్డి, పాములేటి, నందిపలి మాజీ సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, చింతల రాముడు, క్రాంతికుమార్ యాదవ్, రాముడు గౌడ్, మాజీ ఎంపిటిసి దస్తగిరి, గుద్దేటి నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.300 వేతనం వచ్చేవిధంగా పనులు చేయించాలి

పాములపాడు మే 24, ప్రభాతవార్త: ఉపాధి శ్రామికులకు రోజువారి వేతం రూ.300 వచ్చేవిధంగా గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లు పనులు చేయిచించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం నందు ఏపీవో జయంతితో కలిసి ఎంపీడీవో చంద్రశేఖర్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్,ఫీల్డ్ అసిసెంటెల్‌లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఇచ్చిన టార్గెట్ ప్రకారం ప్రతిఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి పనులు కల్పించాలన్నారు. టార్గెట్ పూర్తిచేయని ఫీల్డ్ అసిస్టెంట్‌లు వర్కులను అప్రోల్ చేసుకొని పనులను కల్పించాలన్నారు. మండలానికి 140 ఎకరాల పండ్లతోట పెంపకం టార్గెట్‌గా ఇచ్చారని వాటిని రైతులకు తెలియపరిచి అసక్తిగల రైతులను గుర్తించాలని తెలిపారు.ఈసీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

భక్తి శ్రద్దలతో బక్రీద్‌ను నిర్వహించుకోవాలి

రుద్రవరం, మే 27, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరం మరియు మండలంలోని ముస్లీంలందరు భక్తి శ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని ఎస్ఐ జయప్ప అన్నారు.ఎస్ఐ మాట్లాడుతూ 28న ముస్లీంలు జరుపుకునే బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణం లో నిర్వహించుకొని మసీదుల వల్ల భక్తిశ్రద్దలతో ప్రార్థనలు చేసుకొని ఎలాంటి అల్లర్లు సృష్టించుకోకుండా పండుగను నిర్వహించుకోవాలని ఆయన కోరారు. ఏవరైనా అల్లర్లు సృష్టిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ జయప్ప తెలిపారు.

అంగరంగవైభవంగా మినీ మహానాడు వేడుకలు

రుద్రవరం, మే 27, ప్రభాతవార్త: మండల కేంద్రం రుద్రవరం మరియు మండలంలోని ఆలమూరు క్లస్టర్‌లో మినీ మహానాడు వేడుకలు బుధవారం అంగరంగవైభవంగా జరిగాయి. మండలంలోని మండల టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మండల కేంద్రం అమ్మవారిశాల పరిధిలోని నాలుగురోడ్ల కూడలిలో మినీ మహానాడు సందర్భంగా టీడీపీ జెండాను ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ ఎల్వి రంగనాయకులు శెట్టి, మండల టీడీపీ సీనియర్ నాయకులు జంగా పెద్ద పుల్లారెడ్డి, ఎర్రం ప్రతాప్‌రెడ్డి, అల్లడి చంద్రశేఖర్‌యాదవ్, పేరూరు రామనాథ్‌రెడ్డి, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమ్ములపాటి రాజారావు, యల్లావత్తుల చంద్రమోహన్ యాదవ్, బీరువోలు లక్ష్మీకాంత్‌యాదవ్, శ్రీరంగాపురం నారాయణరెడ్డి, బండారు బాలరాజుయాదవ్, ఏర్వ కృష్ణమూర్తి, మజ్జిగ చంద్రయాదవ్, మొలక గుర్రప్ప టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనమే మహానాడు

కొత్తపల్లి, మే 27, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం మహానాడు అని కొత్తపల్లి మండల టీడీపీ కన్వీనర్ లింగస్వామి గౌడ్, క్లస్టర్ ఇంచార్జీ నారపురెడ్డి పేర్కొన్నారు. వారు బుధవారం మండల కేంద్రం కొత్తపల్లిలో మొదటిరోజు మహానాడు కార్య క్రమం నిర్వహించారు. భారీగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.మొదటి రోజు గ్రామాల నుంచి పాల్గొన్న టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వర్చువల్‌లో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అదేశాల మేరకు గ్రామాల నుంచి అభిమానులు, కార్యకర్తలు తమ సభ్యత్వ గుర్తింపు కార్డులతో పాల్గొన్నారు. రెండవ రోజు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్ యాదవ్, కో క్లస్టర్ ఇంచార్జీ అమర్నాద్‌యాదవ్, నాయకులు జడ్ వెంకటరెడ్డి, బుచ్చిరెడ్డి, మహమ్మద్ రఫీ, మోహన్‌యాదవ్, జహరుల్లా, మన్సూర్, మల్లయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెంచు గిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం

శ్రీశైలంప్రాజెక్టు, మే 27, ప్రభాతవార్త : శ్రీశైలక్షేత్రంలో ప్రతి నెలలో కూడా చివరి బుదువారం రోజున చెంచుగిరిజన భక్తులకు ఉచితంగా స్పర్శదర్శనం కల్పిచండం జరుగుతుంది. చెంచు గిరిజనులు స్వామిఅమ్మవార్ల స్పర్శదర్శనం, అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. స్థానిక చెంచు గూడేములతో పాటు పల్నాడు జిల్లా, మార్కాపురం జిల్లాల నుంచి కూడా చెంచు భక్తులు పాల్గోనడం జరిగింది.ఉదయం చెంచు గిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిధ్యాలతో, చెంచు నృత్యాలతో మల్లన్న స్పర్శదర్శనంకు తరలివచ్చారు. స్పర్శదర్శనం అనంతరం చెంచులందరికి దేవస్థానం అన్న ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్బంగా ఈవో మాట్లాడుతూ చెంచుల భ్రమరాంబాదేవిని తమ కూతురిగా, మల్లికారుజనస్వామిని తమ అల్లుడిగా బావిస్తారన్నారు. ఇదే విధంగా ప్రతి నెల ఒకరోజున చెంచులకు ఉచిత స్పర్శదర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఉచిత స్పర్శదర్శనం చెంచులకు కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు చెంచులు తమ సంతోషంను వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం సహాయ ప్రజాసంబందాల అధికారి యల్లాశేఖర్‌రెడ్డి, ఐటిడిఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం పోయినా.. వదలని వసతి గృహం..!

శ్రీశైలంప్రాజెక్టు,మే27,ప్రభాతవార్త : శ్రీశైలదేవస్థానంలో అవుట్‌సోర్సింగ్ ఏపిఆర్‌ఓ ఉద్యోగం పోయిన వసతి గృహం వదలను అన్నంతలా వ్యవహరిస్తున్నడన్నట్లుగా శ్రీశైలదేవస్థానం ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.గడువు ముగిసింది ఎస్‌ఆర్‌సి నెంబర్ 51 వ నివాస గృహం ఖాళీ చేయమని దేవస్థానం రెవిన్యూ విభాగం అధి కారులు నోటిసులు జారి చేసిన తమకు పట ్టదన్నటు ్లగా వ్యవహరించడంలో అంతర్యం ఏమిటన్నది వెలుగుచూడాల్సి ఉంది.నోటిసు ఇచ్చిన 7 రోజులలోగా సదరు వసతి గృహంను ఖాళీ చేసి దేవస్థానంకు స్వాదీన పరచవలసిందిగా అ నోటిసులో పేర్కనడం జరిగింది.వైసిపి ప్రభుత్వంలో దేవస్థానం తరుపున ఎటువంటి ఉద్యోగ పత్రిక ప్రకటన లేకుండా వైసిపి పెద్దల ప్రసన్నంతో,సిపారస్సు లతో

శ్రీశైలదేవస్థానంలో నిర్ణిత గడువు మేరకు ఉద్యోగం పోందిన అ వ్యక్తి దేవస్థానం నిబందనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నడన్న ఆరోపణలు ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది.వసతి గృహం ఖాళీ చేయాలని నోటిసు ఇవ్వడం జరుగుతుందని సమాచారం ఇచే ్చందుకు సంబందిత ఉద్యోగులు ప్రయత్నం చేసినప్పటికి పలితం లేకుండా పోయిందని చెప్పుకోవడం గమనార ్హం.దేవస్థానం నోటిసు ఇచ్చి గడువులోపు ఖాళీ చేయకపోతే నిబందనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటిసులు పేర్కనడం జరిగింది.అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం పోయిన దర్జాగా దేవస్థానం వసతి గృహంకు తాళాలు వేసుకోని సమాదానం కూడా ఇవ్వకుండా ఉండడంలో అంతర్యం ఏమిటన్నది వెలుగు చూడాల్సి ఉంది. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం పోయినప్పటికిని దేవస్థానంకు చెందిన వసతి గృహంను స్వాదీన పరచకుండా ఉడడంపై దేవస్థానం ఉద్యోగులు మండిపడుతున్నారు.దేవస్థానం నిబందనల ప్రకారం రెవిన్యూ విభాగం వారు పంచనామా నిర్వహించి దేవస్థానం వసతి గృహంను స్వాదినపరుచుకునే అవకాశం కూడా లేకపోలేదు.

టీడీపీ పాలనలోనే.. అభివృద్ధి సాధ్యం

గోనెగండ్ల,మే,27,ప్రభాతవార్త : తెలుగు దేశం పాలనలోనే మహిళల అభివృద్ధి సాధ్యం అని టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ , రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, మండల కన్వీనర్ తిరుపతయ్య నాయుడు, అన్నారు.బుధవారం గోనెగండ్ల మండలంలో క్లస్టర్ 6హెచ్ కైరవాడి,క్లస్టర్ 7 గోనెగండ్ల,క్లస్టర్ 8 పిల్లిగుండ్ల,గ్రామాలలో మహానాడు కార్యక్రమంలో విజయవంతంగా జరిగాయి.దివంగత నేత మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మాహానాడు కార్య క్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పిం చారు. అమరావతిలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని రాష్ట్ర నేతలు ఇచ్చే ప్రసంగాన్ని

ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వార పార్టీ నాయకులు, కార్యకర్తలు వీక్షించారు.అలాగే జాతీయ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇతర నాయకులు ప్రసంగాలను స్థానిక నాయకులు ఆసక్తిగా విన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాని ప్రతీక అయిన ఎన్టీఆర్ ఆశయలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.పార్టీ బలోపేతంకు అందరు ఐక్యంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పరచిన ఏకైక పార్టీ టీడీపీదే అని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి, మే 27, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మర్యాద పూర్వకంగా కలిశారు. తాడేపల్లి లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి బుధవారం ఆమె హాజరయ్యారు హాజరయ్యారు.అనంతరం క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పత్తికొండ నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, గ్రామస్థాయి కార్యకర్తల సమన్వయం,మరియు రానున్న కార్యక్రమాలపై చర్చించారు.ఈ సమావేశానికి పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, ఎంపీలు, పార్లమెంట్ కో–ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీ కో–ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు..

అట్టహాసంగా మహానాడు

నందికొట్కూరు,మే 27,ప్రభాతవార్త:

నందికొట్కూరు పట్టణం క్లస్టర్ నెం.6 ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షం లో మహానాడు వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. బుధవారం స్తానిక టిడిపి కార్యాలయం వద్ద మహానాడు పురస్కారించుకొని టిడిపి జెండాను టిడిపి నాయకులు అవిష్కారించారు. అనంతరం టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు బడుగుబలహీన వర్గాలకు రాజకీయ గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముర్తుజావలి, టిడిపి నాయకులు మద్దిలేటి, పట్టణ బూత్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇంచార్జ్‌లు, కె.ఎస్.ఎస్.సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన మహానాడు-2026

- ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించిన టీడీపీ ఇన్‌చార్జి
- మొదటి రోజు మహానాడు కార్యక్రమం విజయవంతం

మంత్రాలయం, మే 27, ప్రభాతవార్త; టీడీపీ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు–2026 కార్యక్రమం బుధవారం మంత్రాలయం నియోజకవర్గంలోని 10 క్లస్టర్లలో ఎంతో విజయవంతంగా, భారీ స్థాయిలో కొనసాగింది. మహానాడు కార్యక్రమంలో భాగంగా ముందుగా టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, నారా చంద్రబాబునాయుడి నాయకత్వం వర్ధిల్లాలి, తెలుగుదేశం జిందాబాద్ అంటూ నినాదాలతో కార్యక్రమాన్ని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, మంత్రాలయం అబ్జర్వర్ కె.సి.హరి, మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్‌రెడ్డి, ఎన్.రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డిలు ప్రారంభించారు. టీడీపీ ఇన్‌చార్జి ఆధ్వర్యంలో మంత్రాలయం పట్టణంలో మహానాడు కార్యక్రమం నిర్వహించారు. అలాగే మిగతా మూడు మండలాల్లో కూడా డిజిటల్ స్క్రీన్‌ల ఏర్పాటుతో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్దకడబూరు మండలంలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జి సోదరుడు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. కోసిగి మండలంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు ఎన్.రాకేష్‌రెడ్డి పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. నియోజకవర్గవ్యాప్తంగా అన్ని క్లస్టర్లలో మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తల భాగస్వామ్యంతో మహానాడు కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. మొదటిరోజు ఈ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులకు మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

తెలుగుదేశం పార్టీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

: శ్రీశైలం నియోజకవర్గం లో మహానాడు కార్యక్రమం మొదటిరోజు విజయవంతం
: పార్టీలో నామినేటెడ్ పదవుల్లో యువతకు అవకాశం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

ఆత్మకూరు మే 27 ప్రభాతవార్త : బుధవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు,మాజీ మంత్రి బుడ్డా వెంగళరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ సారథ్యంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి ఎల్‌ఈడి స్క్రీన్ పై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు చూపిన మార్గం ప్రజాసేవకు ఆదర్శమని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పేదలు రైతులు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు. మహానాడు కేవలం పార్టీ సమావేశం మాత్రమే కాదని కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే వేదిక అని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాల వయసులో కూడా యువకులతో సమానంగా రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని యువనేత నారా లోకేష్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు.పార్టీని నమ్ముకుని పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దేశంలోనే పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ద్వారా అందించే సదుపాయాన్ని కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని గుర్తు చేశారు.కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఐకమత్యంతో పనిచేస్తే మరింత విజయాలు సాధించగలమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహానాడు స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి

కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నాయకులు కార్యకర్తలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వంగల శివరామిరెడ్డి,రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి పఠాన్ నాగుర్ ఖాన్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ కంచర్ల గోవిందరెడ్డి,పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణు,క్లస్టర్ ఇంచార్జ్ కమతం శేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం భాష, నియోజకవర్గ తెలుగు యువత పస్పిల్ మున్నా, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి,పట్టణ ఉపాధ్యక్షురాలు కల్లు బండి శిరీష,మరియు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదోనిలో ఘనంగా.. మహానాడు పండగ

: ఓ పక్క వర్షం మరోపక్క ఉప్పొంగిన అభిమానం
: కొంకా బ్రదర్స్ ఆధ్వర్యంలో నేడు స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఆదోని రూరల్, మే 27, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది నిర్వహించే పసుపు పండగ మహానాడు ఆదోనిలో కొంకా బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు అధ్యక్షతన టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు మరియు యువ నాయకులు మారుతి నాయుడు ల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదోని నియోజకవర్గం లో మొత్తం పది క్లస్టర్ గా ఏర్పాట్లు చేసి, ప్రతి క్లస్టర్ నుండి దాదాపుగా 500 నుండి 1000 వరకు వర్చువల్ కార్యక్రమంలో పాల్గొనేటట్లు ఏర్పాట్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుధవారం ఉదయం తెల్లవారుజామున నుండే వర్షం రావడంతో వర్షాన్ని కూడా లెక్క చేయని టిడిపి కార్యకర్తలు భారీ సంఖ్యలో మహానాడుకు హాజరై మహానాడు ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాలన్నీ కూడా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. మీనాక్షి నాయుడు ముందుగా సులోచనమ్మ ఫ్యాక్టరీలో నిర్వహించిన మహానాడు కార్యక్రమం వేడుకలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఏడాది కూడా స్వర్గీయ ఎన్ టి రామారావు జయంతి వేడుకను మహానాడుగా తెలుగు పండగ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ మహా పండుగ తెలుగుదేశం కార్యకర్తల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని, గతేడాది మహానాడులో కార్యకర్త అధినేత అనే ముందుకు సాగారని, ఈ ఏడాది మహిళలకు 33 రిజర్వేషన్లు కల్పిస్తామని తీర్మానించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని ఆయన తెలిపారు. భవిష్యత్ తరాలకు కాబోయే లీడర్ మనం నారా

లోకేష్ అని ఆయన తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడుగా ఇటు రాజకీయాల్లో అటు మంత్రిగా కూడా ప్రజలకు అనేక సేవలందిస్తున్నారు అన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ప్రజలకు సేవలు అందిస్తుందని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, యువ నాయకులు భూపాల్ చౌదరి, మారుతి నాయుడు, సిద్ధార్థ నాయుడు, బసాపురం రామస్వామి, లక్ష్మీనారాయణ, సంజీవ, అమర ప్రకాష్, రంగన్న, నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ అంజి,దొడ్డనకేరి వీరేంద్ర, హనుమేష్ యాదవ్, సాదాపురం శేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

తెలుగు వారి రాజకీయ చైతన్యానికి నిలువుటద్దం మహానాడు

తుగ్గలి,మే 27,ప్రభాతవార్త: తెలుగువారి రాజకీయ చైతన్యానికి నిలువుటద్దం మహానాడు అని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రాంపల్లి గ్రామంలో క్లస్టర్–5 క్లస్టర్ ఇంచార్జ్ మసాలశీను ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో మొదటి రోజు మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలుగువారి ఆత్మగౌరవాని ఇ ప్రతీకగా 1982లో స్వరీగ్గయ నందమూరి తారక రామరావు ప్రారంభించిన మహానాడు కేవలం ఒక పార్టీ సమావేశం మాత్రమే కాదని అది తెలుగు వారి రాజకీయ చైతన్యానికి నిలువుటద్దమని ఆయన కొనియాడారు. టిడిపి

ఆవిర్భావంతో నాటి కాంగ్రెస్ ఆదిపత్యానికి ముగింపు పడింది. ఎన్టీఆర్ ప్రజల్లో నింపిన ఆత్మవిశ్వాసం కోట్లాది మందిని ఏకం చేసింది. రైతులు కూలీల కష్టాల నుంచి పుట్టిన ఈ ఊపార్టీ నాటి రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేసింది. ఎన్టీఆర్ స్ఫూర్తితో మొదలైన ఈ ప్రస్థావనం నేటి తరం నాయకత్వానికి అభివృద్ధి రాజకీయాలకు దిక్సూచిగా నిలుస్తూ తెలుగుజాతి చరిత్రలో ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యురాలు వరలక్ష్మి, టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యాక్షుడు వెంకట్రాముడుచౌదరి, రాష్ట్ర నాయకుడు బత్తిన వెంకట్రాముడు, తిమ్మయ్య చౌదరి, రైతు సంఘం నాయకుడు మనోహర్ చౌదరి, ఎస్టీఎస్సీ సెల్ జిల్లా నాయకుడు రాము నాయక్, సొసైటి చైర్మన్ అప్పవేణు, మిద్దె వెంకటేష్, రవి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ, లక్ష్మణస్వామి, జయరాముడు, ప్రతాప్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజం కోసం సాంకేతికతను అందించుపుచ్చుకోవడంలో టీడీపీదే పై చేయి

–మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

బేతంచెర్ల, మే 27, ప్రభాతవార్త: ఇంధన సమస్య తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోధీ ఇచ్చిన పిలుపులో భాగంగా సమాజ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని సాంకేతికతను ఎల్లవేళల అందిపుచ్చుకోవడంలో టీడీపీనే ముందుంటుందని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మహానాడు వర్చువల్ వేదికను గురి ంచి అన్నారు. బుధవారం మండలంలోని ఆర్‌ఎస్ రంగాపురం, బేతంచెర్ల పట్టణంలోని రెండు ఫంక్షన్ హాల్స్ నందు జరిగిన మహానాడు వర్చువల్ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈసందర్భంగా కార్యకర్తలందరిని అప్యాయంగా పలకరించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీ భవిష్యత్తు కార్యక్రమాల

నిర్మాణానికి ప్రణాళిక బద్దంగా సేవలు అందించేందుకు నిర్వహించుకునే పసుపు సైన్యం పండుగ మహానాడును జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించడం గర్వకారణమన్నారు. కార్యక్రమాల్లో మండల కన్వీనర్ యల్లా నాగయ్య, పట్టణ కన్వీనర్ బుగ్గన ప్రసన్న లక్ష్మీ, నాయకులు భీమేశ్వర్‌రెడ్డి, పోలూరు రాఘవరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మినిమహానాడు సంబరాల్లో శ్రీశైలం తేదేపా తమ్ముళ్లు

శ్రీశైలంప్రాజెకు ్ట,మే27,ప్రభాతవార్త

ఏపి వ్యాప్తంగా జరుగుతున్న తేదేపా మినిమహానాడు సంబరాల్లో బాగంగా శ్రీశైలం తేదేపా తమ్ముళ్లు సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి.ఈ నేపధ్యాంలో శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్య్ బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుదువారంనాడు సుండిపెంట కాలనీలో బైక్ ర్యాలిని నిర్వహించారు. తేదేపా వ్యవస్థపకులు స్వర్గియ నందమూరి తారకరామారావు విగ్రహం నకు పూలమాలలు వేసి నాయకులు నివాళాలు అర్పించారు.ఈ ర్యాలి శ్రీశైలం మండలం తేదేపా ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి పర్యవేక్షణలో విజయవంతంగా సాగింది.పసుపు జెండాలతో కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం స్థానిక రెడ్ల కల్యాణ మండపంలో తేదేపా కార్యకర్తలు, క్లస్టర్లు,భూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేం చేసారు.ఈ సందర్భంగా తేదేపా శ్రీశైలం మండలం ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగే మినిమహానాడు కార్యక్రమం పార్టి కేడర్‌ను ఎంతో ఉత్తేజపరుస్తుందని అన్నారు.పార్టికి ప్రతి కార్యకర్త ఒక పునాది రాయి అని తెలిపారు.ఐక్యంగా అందరు కలసిమెలసి పనిచేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో తేదేపా మండల నాయకులు నాగేళ్ల సురేష్,జుల్యానాయక్,శ్రీనివాసరెడ్డి,ఉమా,మల్లేష్ పాల్గోన్నారు.

పాండవగల్లు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం..

: రైతు దుబ్బన్న మృతి

ఆదోని క్రైమ్, మే 27 ప్రభాతవార్త: ఆదోని మండలం పాండవగల్లు గ్రామ సమీపంలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం లో ఓ రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం, కౌతాళం మండలం కామవరం గ్రామానికి చెందిన ఎల్. దుబ్బన్న (37) బైక్‌పై ఆదోనికి పత్తి విత్తనాలు కొనుగోలు చేసేందుకు వెళ్తుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దుబ్బన్న తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పెద్ద తుంబలం ఎస్ఐ విద్యశ్రీ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రైతు దుబ్బన్న మృతితో కుటుంబం విషాద ఛాయలు అలుముకున్నాయి

మంత్రాలయం లో ఘనంగా డిజిటల్ మహానాడు

: జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు : శ్రీనివాస్ రెడ్డి

మంత్రాలయం, మే 27 ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లో వాసవి కల్యాణ మండపం లో టీడీపీ డిజిటల్ మహానాడు కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్ స్వామి, క్లస్టర్ ఇన్చార్జ్ యల్లారెడ్డి అధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి అదేశాల మేరకు ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా టిడిపి జెండా ఆవిష్కరణ చేసి టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి సభా ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరం అమర్నాథ్ రెడ్డి, క్రిష్ణా మోహన్ రెడ్డి,విజయరామిరెడ్డి, నర్సా రెడ్డి,వట్టేప్ప నరసింహులు,వగరూరు అబ్దుల్ సాబ్,లక్ష్మారి రామయ్య,మాలపల్లి భీమన్న ఆచారి,సుగూరు ఈరన్న, సుజ్ఞాన్నాం , యస్ సి సెల్ నాయకులు యోబు,రవి, భీమన్న, హనుమంతు, సాయి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశంకు.. బలం..బలగం.. కార్యకర్తలే : టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి

కోడుమూరు,మే 27, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి .. బలం ... బలగం .. అంతా కార్యకర్తలేనని కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్,జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న డిజిటల్ టీడీపీ మహానాడు కార్యక్రమాలల్లో భాగంగా బుధవారం కోడుమూరులో రెండు రోజుల పాటు జరిగే మహానాడు కార్యక్రమాలకు టీడీపీ నేతలు డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి,నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రామలింగారెడ్డిలు హజరయ్యారు. ముందుగా నేతలు టీడీపీ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి డిజిటల్ ద్వారా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు ప్రసంగించిన ప్రసంగాలను డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించారు. అనంతరం టీడీపీ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి కార్యాకర్తలనుద్ధేశించి ప్రసంగి ంచారు. గత రెండేళ్ల ఎ రాంభూపాల్‌రెడ్డి,స్థానిక నాయకులు క్లస్టర్ కన్వీనర్ బి.ఎల్లప్ప నాయుడు,కె.యి మల్లికర్జునగౌడ్, గంగాధర్ నాయుడు, గోపాల్ నాయుడు,డీలర్ క్రిష్ణ, కురువరాముడు, హనుమంతప్ప, బోసు,బ్రిటీష్ రాముడు,మోడల్ స్కూల్ చైర్మన్ మధు,పులకుర్తి త్రివేది,క్రిష్ణాపురం శంకర్‌రెడ్డి, పురుషోత్తమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.